గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఆర్.సుభాష్ రెడ్డిమరియు
గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఎ.శంకర నారాయణ.

సివిల్ మిస్లేనియస్ అప్పీలు సంఖ్య.344/2015.

తీర్పు: (న్యాయమూర్తి ఆర్. సుభాష్ రెడ్డి ద్వారా వెలువరించబడినది)

II అదనపు జిల్లా జడ్జి, విశాఖపట్టణమువారు ఐ.ఎ.సంఖ్య.772/2015లో తేది. 01-05-2015. నాడు జారీ చేసిన ఉత్తర్వు వలన వ్యధ చెంది ఓ.ఎస్.సంఖ్య.319/2015 సూట్లోని ఏడవ ప్రతివాది ఈ సివిల్ మిస్లేనియస్ సివిల్ అప్పీలును దాఖలు చేసెను.

మొదటి ప్రతివాది – వాది దాఖలు చేసిన సూట్ లో ఆర్డర్ 39, నిబంధన 1 మరియు 2 క్రింద ఆమె ఐ.ఎ.సంఖ్య.772/2015లో దరఖాస్తును దాఖలు చేసి, షెడ్యూలు ఆస్తి పరిష్కారము కాకుండా ఉన్నందున, అట్టి ఆస్తిని అన్యాక్రాంతము చేయకుండా మరియు దానిపై ప్రయోజనము పొందకుండా ఇన్ జంక్షన్ ఉత్తర్వుతో ప్రతివాదులను నిరోధించాలని కోరెను.తేది.01-05-2015 నాడు తాత్కాలిక ఉత్తర్వు నోసుగుచూ, కేసును తేది.01-06-2015కు వాయిదా *వేస్తే ట్రయల్* కోర్టు వారు యధాస్థితిని కొనసాగించాలని ఆదేశించిరి. ఈ అప్పీలు దాఖలు అయినపుడు, ఈ కోర్టు తేది.14-05-2015 నాడు వివాదాస్పద *ఉత్తర్వును తాత్కాలికముగా* నిలిపి వేయుటకు ఉత్తర్వును జారీ చేసిరి.

కేసు విచారణకు వచ్చినపుడు, ప్రతి ప్రమాణ పత్రమును ఐ.ఎ.సంఖ్య.772/2015లో ముందుగానే దాఖలు చేసిరని అప్పీలుదారు తరపు విద్యావంతుడైన న్యాయవాది పేర్కొనెను.అట్టి వివాదాస్పద ఉత్తర్వును తేది.01-06-2015 వరకు నిరోధించినందుననూ, మరియు అట్టి ఉత్తర్వును ఈ కోర్టు వారు నిలిపి ఉంచి నందుననూ, ఈ సి.ఏం.ఎ ను పరిష్కరించుట సముచితమని మా అభిప్రాయము.కావున,II అదనపు జిల్లా జడ్జి, విశాఖపట్నం వారు ఐ.ఎ. సంఖ్య.772/2015ను ఇంకనూ పరిష్కరించనిచో, వీలైనంత త్వరగా, లేక ఈ ఉత్తర్వు అందిన తేది నుండి 2 నెలల లోపు పరిష్కరించాలని వారికి ఆదేశాలివ్వడమైనది.

ఈ కోర్టు వారు తేది.14-05-2015 నాడు జారీ చేసిన తాత్కాలిక ఉత్తర్వు ఐ.ఎ.సంఖ్య.772/2015 పరిష్కరించబడే వరకూ కొనసాగును.ట్రయల్ కోర్టు వారు ఈ కోర్టు వారి పరిశీలనల వలన ప్రభావితము కాకుండా, ఐ.ఎలోని యోగ్యతను బట్టియే ఐ.ఎ.సంఖ్య.772/2015ను పరిష్కరించవలెను.ఏమైనా సంబంధిత దరఖాస్తులు పరిష్కారము కొరకు వేచి ఉంటే, అవి కూడా ఐ.ఎ.సంఖ్య.772/2015తో పాటు పరిష్కరించబడునని ప్రత్యేకించి చెప్పనవసరము లేదు.

పైన తెలిపిన పరిశీలనలతో, అప్పీలు పరిష్కరించబడెను.ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.

పెండింగ్ లో ఉన్న ఇతర దరఖాస్తులు ఏదైనా ఉంటే అవి ముగించబడెను

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

ఆర్.సుభాష్ రెడ్డి, న్యాయమూర్తి

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

ఎ. శంకర్ నారాయణ, న్యాయమూర్తి

20 జూలై, 2015